ప్రజల మాట ప్రగతి బాట

బెల్లంపల్లి/చెన్నూర్ నియోజకవర్గం

# ఘనంగా ఎంగిలిపూల సంబురం



భీమారం : ఆవుడం క్రాస్ రోడ్డు సమీపంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మందమర్రి రూరల్ : పొన్నారంలో బతుకమ్మ చీరలను ధరించి బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బెల్లంపల్లి, అక్టోబర్ 14: ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డుల్లోని ముఖ్య కూడళ్ల వద్ద బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బజార్ ఏరియా బంతి, తంగెడి పువ్వు, గునుగు, వివిధ రకాల పూల విక్రయాలు జోరుగా సాగాయి.



చెన్నూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు



తాండూర్ : బోయపల్లిలో వేడుకల్లో బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి

**వేమనపల్లిలో..**

వేమనపల్లి, అక్టోబర్ 14 : వేమనపల్లి మండల కేంద్రంతో పాటు జిల్లెడ, బుయ్యారం, సూరారం, గొర్లపల్లి, నీల్వాయి, అన్ని గ్రామాల్లో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.

**చెన్నూర్‌లో..**

చెన్నూర్/చెన్నూర్ టౌన్, అక్టోబర్ 14: చెన్నూర్ పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు వీలుగా ఖాళీ స్థలాలు, బతుకమ్మ మైదానాలు సిద్ధంచేశారు. విద్యుత్ దీపాలను అలంకరించారు. సాయంత్రం బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు.

**కోల్ బెల్ట్‌లో సందడి**

రామకృష్ణాపూర్, అక్టోబర్ 14: కోల్ బెల్ట్‌లోని రామకృష్ణాపూర్(క్యాతనపల్లి) మున్సిపాలిటీలో వాడవాడలా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించార. సీహెచ్‌పీ ప్రాంగణంలోని తెలంగాణ తల్లివద్ద బతుకమ్మలను వేసి వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. మందమర్రి పరిధిలోని బొక్కలగుట్ట పంచాయతీలోని బొక్కలగుట్ట, కోటేశ్వరావుపల్లె, పులిమడుగులో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**మందమర్రిలో..**

మందమర్రి, అక్టోబర్ 14: మందమర్రిలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కెట్‌తో పాటు పాల చెట్టు ఏరియా, పాతబస్టాండ్ ఏరియాల్లో పూల దుకాణాల వద్ద మహిళల సందడి కనిపించింది. అన్ని కాలనీల్లో బతుకమ్మ వేడుకలకు నాయకులు ఏర్పాట్లు చేశారు.

**పలు మండలాల్లో..**

కాసిపేట /తాండూర్/భీమారం/ కోటపల్లి, అక్టోబర్ 14 : కాసిపేట, తాండూర్, కోటపల్లి, భీమారం మండలాల్లోని అన్ని గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. తాండూర్ మండలంలో అన్ని మండలాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.

**పొన్నారంలో 'బతుకమ్మ' చీరలను ధరించిన మహిళలు..**

మందమర్రి రూరల్, అక్టోబర్ 14: మందమర్రి మండలంలో వేడుకలు ఘనంగా జరిగాయి. పొన్నారంలో సర్పంచ్ సంకె లక్ష్మితో కలిసి తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలను ధరించి బతుకమ్మ సంబురాలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



బెల్లంపల్లిలో..



కోటపల్లి : రాంపూర్‌లో..



మందమర్రిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రామకృష్ణాపూర్ : భగత్‌సింగ్‌నగర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కాసిపేట : సోమగూడెంలో..

## శరన్నవరాత్రి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



మందమర్రి ఒకటవ జోన్‌లో సిద్ధమైన మండపం

మందమర్రి, అక్టోబర్ 14: దుర్గాదేవీ నవరాత్రోత్సవాల నిర్వహణకు మందమర్రి లో ఒకటవ జోన్ పోస్టాఫీస్ ఏరియాలోని వన దుర్గాదేవి ఆలయంతో పాటు శ్రీవేంకటేశ్వర ఆలయం వద్ద మండపాలను సిద్ధం చేశారు. పట్టణంలోని మార్కెట్, పాతబస్టాండ్, యాపల్, శ్రీపతినగర్, దీపక్‌నగర్, ముడవ జోన్, ప్రాణహిత కాలనీ, మారుతీ నగర్, రామన్ కాలనీ, గాంధీనగర్ ఏరియాలలో మండపాలను సిద్ధం చేశారు.

## రేపటి నుంచి కొత్త దవాఖానలో వైద్య సేవలు

చెన్నూర్, అక్టోబర్ 14: చెన్నూర్ పట్టణంలో రూ 10 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల దవాఖానలో సోమవారం నుంచి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని దవాఖాన సూపరింటెండెంట్ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన దవాఖాన నిర్మాణంలో భాగంగా ఇప్పటి వరకు పట్టణ సమీపంలోని ఎల్లక్కపేటలోని సింగరేణి డిస్పెన్సరీలో వైద్య సేవలందించనట్లు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఇటీవల దవాఖానను ప్రారంభించడంతో అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ నెల 16 నుంచి రోగులకు అన్ని రకాల వైద్య సేవలందించనున్నట్లు తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి



ప్రజలతో మాట్లాడుతున్న ఏసీపీ సదయ్య

వేమనపల్లి, అక్టోబర్ 14 : రానున్న అసెంబ్లీ ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా జరిగేలా ప్రజలందరూ సహకరించాలని బెల్లంపల్లి ఏసీపీ సదయ్య కోరారు. శనివారం మండలంలోని నీల్వాయి, వేమనపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలతో ఏసీపీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలందరూ నిబంధనలు పాటించాలని, రూ. 50 వేల కంటే ఎక్కువ నగదును తీసుకువెళితే అందుకు తగిన ఆధారాలను చూపించాలని లేకుంటే నగదును సీజ్ చేస్తామని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట చెన్నూర్‌రూరల్ సీఐ విద్యాసాగర్, బెల్లంపల్లిరూరల్ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు, పోలీసులు పాల్గొన్నారు

## బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కోటపల్లి మండల ఇన్‌చార్జిగా మోహన్ రెడ్డి



విప్ బాల్క సుమన్‌తో మోహన్ రెడ్డి

కోటపల్లి, అక్టోబర్ 14 : భారత రాష్ట్ర సమితి సోషన్ మీడియా కోటపల్లి మండల ఇన్‌చార్జిగా మండలంలోని షట్‌పల్లి గ్రామానికి చెందిన గోనె మోహన్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఏర్పడనున్న పారుపల్లి మండల సోషల్ మీడియా ఇన్‌చార్జిగా ఆసంపల్లి సంపత్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్, ఎంపీపీ మంత్రి సురేఖ, వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బైస ప్రబాకర్, పీఏసీఎస్ చైర్మన్ సాంబాగౌడ్, బీఆర్‌ఎస్ చెన్నూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముల్కల్ల ఉమాశశిపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్, మండల నాయకులు, కార్యకర్తలకు మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు..

## '12-డీ'తో ఇంటి నుంచే ఓటు వేయచ్చు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడం దత్తు



12-డీ ఫామ్‌లను పంపిణీ చేస్తున్న రిటర్నింగ్ అధికారి దత్తు

చెన్నూర్, అక్టోబర్ 14: పోలింగ్ కేంద్రానికి రాలేని 80 ఏండ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు వేసి, ఓటు హక్కును వినియోగించు కోవచ్చని చెన్నూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడం దత్తు తెలిపారు. చెన్నూర్ పట్టణంలో 80ఏండ్లు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు శనివారం బీఎల్‌వోలు 12-డీ ఫాంలను పంపిణీ చేశారు. పోలింగ్‌కు 9రోజుల ముందు ఈ 12-డీ ఫాంలను నింపి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేస్తే పోస్టల్ బ్యాలెట్ అందించనున్నట్లు తెలిపారు. నియోజవర్గంలో 3,097మంది 80ఏండ్లు వయస్సు దాటిన వృద్ధులు, దివ్యాంగులున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం తహసీల్దార్ విశ్వంబర్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, బీఎల్‌వోలు రజియా, చెన్న మంగమ్మ, తోట లావణ్య, విజయపాల్గొన్నారు.

## ఉత్సాహంగా జోనల్‌స్థాయి పోటీలు

చెన్నూర్, అక్టోబర్ 14: చెన్నూర్‌లోని సాంఘీక సంక్షేమశాఖ గురుకుల (బాలికల) పాఠశాలలో జరుగుతున్న సాంఘీక సంక్షేమశాఖ గురుకుల (బాలికల) పాఠశాలల విద్యార్థునుల కాళేశ్వరం జోనల్ స్థాయి పోటీలు కొనసాగుతున్నాయి. రెండవ రోజైన శనివారం విదార్థునులకు అథ్లెటిక్స్‌తో పాటు పలు రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో కాళేశ్వరం జోన్ పరిధిలోని 15 పాఠశాల నుంచి 1,275మంది విద్యార్థునులు పాల్గొన్నారు. ఈ పోటీలను ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ రీజియన్ల నుంచి ప్రత్యేకంగా ఎంపిక చేసిన 17 మంది పీడీలు, పీఈటీలతో నిర్వహిస్తున్నారు. పోటీలకు సంబంధించిన అంశాలను ఆదిలాబాద్ రీజినల్ కో-ఆర్డినేటర్ స్వరూపారాణి పర్యవేక్షిస్తున్నారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

**పోటీల్లో విజేతలు వీరే..**

అండర్-14 విభాగంలో లాంగ్ జంప్‌లో టీ లక్ష్మి (సిర్పూర్-టీ) ప్రథమ, ఎం వేదాంశిక (ములుగు) ద్వితీయ, ఏ కీర్తన (లక్షెట్టిపేట) తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. అండర్-17విభాగంలో లాంగ్ జంప్‌లో బీ కృష్ణవేణి (చిట్యాల) ప్రథమ, సంస్కృతి (చెన్నూర్) ద్వితీయ, ఎం దీపిక (లక్షెట్టిపేట) తృతీయ. అండర్-17 విభాగంలో 1500మీటర్ల పరుగు పందెంలో ఏ రాణి (చిట్యాల) ప్రథమ, ఆశ్రిత (లక్షెట్టిపేట) ద్వితీయ, రక్షిత (సిర్పూర్-టీ) తృతీయ, అండర్-19 విభాగంలో 1500మీటర్ల పరుగు పందెంలో రశ్మిత (లక్షెట్టిపేట) ప్రథమ, బీ సుస్మిత (మల్లాపూర్) ద్వితీయ, మయూర (మందమర్రి) తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి మెడల్స్ అందించి అభినందించారు.

**జోనల్ స్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ**

కోటపల్లి, అక్టోబర్ 14 : ఆసిఫాబాద్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల క్రీడా పోటీల్లో మంచిర్యాల జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. కోటపల్లి ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థిని కె శృతి వాలీబాల్ అండర్ 14 విభాగం, కే చంద్రకళ, కే అంజలి వాలీబాల్ అండర్ 17 విభాగంలో టీ వసంత ఖోఖో, ఎం అనూష కబడ్డీ విభాగంలో రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం వివరించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గంగారాం, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.